teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## ఎల్ఐసీ నూతన సంవత్సర కానుక

సరికొత్త జీవన్ ఉత్సవ్ ప్లాన్

లాప్స్ అయిన పాలసీలకు బంపర్ ఆఫర్

జనవరి 12 నుండి సింగిల్ ప్రీమియం పాలసీ ప్రారంభం




06

ములుగు | సంపుటి : 04 | సంచిక : 191 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 7 జనవరి 2026 | పేజీలు : 08 | వెల ‘5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.



# ట్రాఫిక్ కష్టాలకు ఎయిర్ చెక్

## గాలిలో ఎగిరే సూపర్ టాక్సీ ఆవిష్కరణ

### ఐఐటీ హైదరాబాద్ సంచలనం

### గంటల ప్రయాణం నిమిషాల్లోనే

### 120 కి.మీ వేగంతో గగనవిహారం

నగరాల్లో ట్రాఫిక్ అంటేనే ఒక యుద్ధం. కానీ త్వరలో ఈ పరిస్థితి మారబోతోంది. సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ హైదరాబాద్ (ఐఐటీ-హెచ్) క్యాంపస్‌లో శనివారం ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఐఐటీ హెచ్ ఫ్యాకల్టీ సభ్యులు దీపక్ జాన్ మాథ్యూ, ఆయన సహచరుడు కేతన్ చతుర్మత సంయుక్తంగా రూపొందించిన ఈ సూపర్ ఎయిర్ టాక్సీ భవిష్యత్తు పట్టణ రవాణా వ్యవస్థను సమూలంగా మార్చేయనుంది.

2



## చరిత్రలో తొలిసారి

## ఆదివారం నాడే కేంద్ర బడ్జెట్



సరికొత్త రికార్డు దిశగా నిర్మలమ్మ

సెలవు రోజైనా బ్రేక్ పడని ఆనవాయితీ

కొత్త ఆదాయపు పన్ను చట్టం అమలుపై ఉత్కంఠ

02

## తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహన విప్లవం

- త్వరలో 2800 కొత్త ఈవీ బస్సులు
- నగరపాలక సంస్థలకు భారీగా ఎలక్ట్రిక్ బస్సులు
- వరంగల్‌కు 100, నిజామాబాద్‌కు 50




02



### సింగరేణి, విద్యుత్ కార్మికులకు వరం

రూ. 1 కోటి ప్రమాద బీమా ప్రకటించిన భట్టి విక్రమార్క

ప్రభుత్వంపై భారం పడకుండా ఇన్సూరెన్స్ సౌకర్యం

.. వివరాలు 5లో




### ఆధార్ వినియోగ దారులకు షాక్

పెరిగిన పీవీసీ కార్డ్ ధరలు

రూ. 50 నుండి రూ. 75కి చేరిన సర్వీస్ ఛార్జీలు

జనవరి 1 నుండి అమలులోకి వచ్చిన కొత్త ధరలు

.. వివరాలు 5లో

## హైదరాబాద్ భవిష్యత్తు కోసం హిల్ట్ పాలసీ

### కాలుష్య రహిత నగరమే లక్ష్యం

పరిశ్రమల తరలింపుపై వెనక్కి తగ్గేదే లేదు

అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం



హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): ప్రకృతి ఒకసారి నాశనమైతే తిరిగి తీసుకురాలేమని అందువల్ల రేపటి తరాల భవిష్యత్, నేల మనుగడ కోసం హిల్ట్ పాలసీ తీసుకువస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించడం మన బాధ్యత అని చెప్పారు. మంగళవారం హిల్ట్ పాలసీపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన హిల్ట్ పాలసీని సాదాసీదా

మిగతా 2 లో



## రాష్ట్రంలో మళ్ళీ రాబందుల కాలం

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు
- కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ పరోక్ష స్పందన
- కుటుంబంలో గొడవలు సహజం.. సర్దుకుపోవాలి

జనగాం, జనవరి 06 (తీన్మార్ న్యూస్): శాసనమండలిలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై కల్వకుంట్ల కవిత కీలక ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా కవిత వ్యాఖ్యలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మిగతా 5 లో

### జిల్లాల పునర్వ్యవస్థీకరణకు సర్కార్ సిద్ధం

- మంత్రి పొంగులేటి కీలక ప్రకటన
- జిల్లాల విభజన అశాస్త్రీయం
- అసెంబ్లీలో మంత్రి విమర్శలు



హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో గత పాలకుల హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మిగతా 6 లో



### వరంగల్ కోట ఆక్రమణలపై సీఎంకు కిషన్‌రెడ్డి లేఖ

చారిత్రక సంపదను కాపాడాలని విజ్ఞప్తి

అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని డిమాండ్

.. వివరాలు 5లో



06

## సామాజిక తెలంగాణ కోసం కలిసి నడుద్దాం

కల్వకుంట్ల కవిత పిలుపు

కవిత నాయకత్వానికి ప్రజా, ఉద్యోగ, విద్యార్థి సంఘాల మద్దతు

## వేసవిలో నీటి ఎద్దడి రాకూడదు

అధికారులకు మంత్రి సీతక్క కీలక ఆదేశాలు

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

సిబ్బందిని హెచ్చరించిన మంత్రి సీతక్క



06




# వైద్యం వాయిదా..?

## ములుగు ఏరియా ఆసుపత్రిలో..

ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు అస్తవ్యస్తంగా మారాయి. పేదలకు అండగా ఉండాల్సిన సర్కారు దవాఖానాలో యంత్రాల మొరాయింపు, అధికారుల నిర్లక్ష్యం వెరసి రోగుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. సరైన సమయంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరగకపోవడంతో, సరైన సమయంలో చికిత్స అందక రోగుల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారుతున్న పరిస్థితి నెలకొన్నది. సకాలంలో అందని రిపోర్ట్స్ కారణంగా ఆయా రోగులకు రిపోర్ట్స్ కి తగిన.. సరైన వైద్య చికిత్స అందడం వాయిదా పడినట్లే అవుతున్నది.

**– ములుగు, జనవరి 06 (తీన్మార్ న్యూస్)**




**ల్యాబ్ యంత్రాల మొరాయింపుతో.. రిపోర్ట్స్ లేట్**

**సకాలంలో నివేదికలతో చికిత్స వికటించే అవకాశం**

**గందరగోళంలో రోగులు మరియు అటెండెంట్లు**

### రిపోర్టుల కోసం ఎదురుచూపులు

### గందరగోళంలో అటెండెంట్లు

స్థానికంగా పరీక్షలు చేసే వీలు లేకపోవడంతో, శాంపిల్స్‌ను సేకరించి హన్మకొండ లేదా నర్సంపేటలోని టి-హబ్ కేంద్రాలకు పంపిస్తున్నారు. అక్కడి నుండి రిపోర్టులు రావడానికి రోజుల తరబడి సమయం పడుతుండటంతో, రోగుల బంధువులు ఆసుపత్రి మెట్లపైనే పడిగాపులు కాస్తున్నారు. రిపోర్టులు ఎప్పుడు వస్తాయి? అని అడిగితే ఆసుపత్రి సిబ్బంది నుండి సరైన సమాధానం రాకపోగా, రోగుల అటెండెంట్లపై విసుగు ప్రదర్శిస్తుండటంతో ఆసుపత్రి ఆవరణలో నిత్యం ఘర్షణ వాతావరణం నెలకొంటోంది. వైద్యం కోసం వచ్చిన పేదలు, బయట ప్రైవేట్ ల్యాబ్‌లలో వేల రూపాయలు పోసి పరీక్షలు చేయించుకోలేక నరకయాతన అనుభవిస్తున్నారు.




### అధికారుల నిర్లక్ష్యం - కుంటుపడిన సమన్వయం

ఇంజనీర్లు వచ్చి మరమ్మతులు చేస్తున్నట్లు చెబుతున్నా, ఫలితం మాత్రం శూన్యం. సుమారుగా గత నాలుగు నెలలుగా ఇదే తంతు కొనసాగుతుండటం అధికారుల చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది. సిబ్బంది మధ్య సమన్వయ లోపం, మరియు పరిపాలనా పరమైన జాప్యం వల్ల సామాన్యుడికి అందాల్సిన ఉచిత వైద్యం అందని ద్రాక్షలా మారింది.

### పెను వివాదంగా మారిన సిబ్బంది కొరత

మరోవైపు ఆసుపత్రిలో సిబ్బంది నియామకాలపై నెలకొన్న గందరగోళం కూడా సేవలపై ప్రభావం చూపుతోంది. కాంట్రాక్ట్ సిబ్బందిని తొలగించి కొత్తవారిని తీసుకునే ప్రక్రియలో ల్యాబ్ నిర్వహణ గాలికి వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. బాధ్యత వహించాల్సిన ఉన్నతాధికారులు మాత్రం ఒకరిపై ఒకరు నెట్టేసుకుంటూ కాలయాపన చేస్తున్నారనేది స్పష్టమవుతోంది.



### నివేదికలు సకాలంలో అందకపోతే చికిత్స వికటించే అవకాశం

వైద్య పరీక్షల నివేదికలు సకాలంలో అందకపోతే చికిత్స వికటించి ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు సకాలంలో అందకపోతే అది ఃవైద్య నేరంః కిందకే వస్తుందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, ములుగు ఏరియా ఆసుపత్రికి కొత్త మెడికల్ యంత్రాలను మంజూరు చేయాలని, లేదా సత్వరమే రిపేర్ చేయాలని రోగులకు మెరుగైన సేవలందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, రిపోర్టులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ములుగు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### యంత్రాల మొరాయింపుతో స్థానికంగా నిలిచిన పరీక్షలు

ఆసుపత్రిలో అత్యంత కీలకమైన థైరాయిడ్ మరియు బయోకెమిస్ట్రీ పరీక్షలు చేసే యంత్రాలు సాంకేతిక లోపాలతో పనిచేయకపోవడంతో స్థానికంగా ఇట్టి సేవలు ఆగిపోయాయి. దీనివల్ల నిత్యం వందలాది మందికి అవసరమయ్యే క్రింది పరీక్షలు నిలిచిపోయాయి.

- LFT (లివర్ ఫంక్షన్ టెస్ట్)
- RFT (కిడ్నీ ఫంక్షన్ టెస్ట్)
- థైరాయిడ్ మరియు లిపిడ్ ప్రొఫైల్
- షుగర్ మరియు సీఆర్పీ

పరీక్షలు యంత్రం ఃప్రోబ్ః సమస్యతో పనిచేయడం లేదు. మరోవైపు బయోకెమిస్ట్రీ మెషిన్ ఃబ్రేక్ డౌన్ః కావడంతో ల్యాబ్ సేవలు స్తంభించిపోయాయి.

# ట్రాఫిక్ కష్టాలకు ఎయిర్ చెక్

హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): నగరాల్లో ట్రాఫిక్ అంటేనే ఒక యుద్ధం. కానీ త్వరలో ఈ పరిస్థితి మారబోతోంది. సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ హైదరాబాద్ (ఐఐటీ-హెచ్) క్యాంపస్‌లో శనివారం ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఐఐటీహెచ్ ఫ్యాకల్టీ సభ్యులు దీపక్ జాన్ మాథ్యూ, ఆయన సహచరుడు కేతన్ చతుర్మత సంయుక్తంగా రూపొందించిన ఈ సూపర్ ఎయిర్ టాక్సీ భవిష్యత్తు పట్టణ రవాణా వ్యవస్థను సమూలంగా మార్చేయనుంది.

### ఈ ఎయిర్ టాక్సీ ప్రత్యేకతలు:

సూపర్ స్పీడ్: ఈ టాక్సీ గంటకు 60 నుండి 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. రోడ్డు మార్గంలో గంట పట్టే ప్రయాణాన్ని కేవలం 10-15 నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చు.

పేలోడ్ సామర్థ్యం: ఇది దాదాపు 120 కిలోల బరువును సునాయాసంగా మోసుకెళ్లగలదు.

పైలట్ రహిత ప్రయాణం: ఇది పూర్తిగా ఆటోమేటెడ్ వ్యవస్థ. ముందుగా ప్రోగ్రామ్ చేసిన నావిగేషన్ ఆధారంగా పనిచేస్తుంది. ప్రయాణికులు కూర్చుంటే చాలు, ఎటువంటి మాన్యువల్ సాయం లేకుండా గమ్యస్థానానికి చేరుస్తుంది.

### వైద్య రంగంలో సంజీవని:

ఈ ఎయిర్ టాక్సీ కేవలం సామాన్య ప్రయాణాలకే కాదు, అత్యవసర వైద్య సేవల్లోనూ కీలకం కానుంది. ముఖ్యంగా అవయవ మార్పిడి సమయంలో మానవ అవయవాలను నిమిషాల వ్యవధిలో ఒక ఆసుపత్రి నుండి మరో ఆసుపత్రికి చేర్చడానికి ఇది ఃగ్రీన్



ఛానల్ః కంటే వేగంగా పనిచేస్తుంది.

### ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది?

ప్రస్తుతం ఈ ప్రోటోటైప్ పరీక్షల దశలో ఉంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుండి అనుమతులు రావాల్సి ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, 2026 లేదా 2027 నాటికి ఈ ఎయిర్ టాక్సీలు వాణిజ్యపరంగా మనకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. శాస్త్ర సాంకేతిక రంగంలో భారత్, ముఖ్యంగా తెలంగాణ గడ్డపై ఉన్న ఐఐటీ హైదరాబాద్ సాధించిన ఈ విజయం గర్వించదగ్గ విషయం. మనం సినిమాల్లో చూసే సైన్స్ ఫిక్షన్ దృశ్యాలు త్వరలోనే హైదరాబాద్ గగనతలంపై సాకారం కాబోతున్నాయి.

# చరిత్రలో తొలిసారి ఆదివారం నాడే కేంద్ర బడ్జెట్

న్యూ ఢిల్లీ, జనవరి 06 (తీన్మార్ న్యూస్): దేశ చరిత్రలో ఫస్ట్ టైమ్ వార్షిక బడ్జెట్ సమావేశాలు ప్రాధ్యాన్యతను సంతరించుకోబోతున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీ అది కూడా ఆదివారం రోజున ప్రవేశపెట్టనుంది. సాధారణంగా సెలవు దినాల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ఆనవాయితీ లేనప్పటికీ, నరేంద్ర మోదీ సర్కార్ ఆ రూల్‌ను బ్రేక్ చేయబోతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. అనంతరం అదే రోజున ఆర్థిక సర్వేను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న కొత్త ఆదాయపు పన్ను చట్టం నేపథ్యంలో, ఈ బడ్జెట్‌లో సామాన్యులకు పన్ను రాయితీలు, మధ్య తరగతి ప్రజలకు ఊరటనిచ్చే ప్రకటనలు ఉంటాయని తెలుస్తోంది.

### ఆదివారమే ఎందుకంటే

అయితే, 2017 నుంచి బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టడం సర్వసాధారణం. ఏప్రిల్ 1న కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే నాటికే నిధుల కేటాయింపులు, ఇతర పరిపాలనా ప్రక్రియలు పూర్తి కావాలనే లక్ష్యంతో కేంద్రం ఆ తేదీని ఖరారు చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 ఆదివారం అయినప్పటికీ, ఆ పరంపరను కొనసాగిస్తూ అదే రోజున బడ్జెట్ ప్రవేశపెట్టాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. గతంలో 1999లో యశ్వంత్ సిన్హా కూడా



సరిగ్గా ఇలాగే ఆదివారం నాడే బడ్జెట్ ప్రవేశపెట్టారు.

### నిర్మలా సీతారామన్ సరికొత్త రికార్డు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్‌తో ఒక అరుదైన మైలురాయిని చేరుకోబోతున్నారు. వరుసగా 9వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా ఆమె రికార్డు సృష్టించనున్నారు. ఇప్పటి వరకు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధికంగా 10 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టగా, చిదంబరం 9 సార్లు ప్రవేశపెట్టారు. అయితే, వరుసగా 9 సార్లు ప్రవేశపెట్టిన ఘనత నిర్మలా సీతారామన్‌కే దక్కనుంది.

# పది పరీక్షల్లో మెరుగైన ఫలితాల దిశగా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, జనవరి 06 (తీన్మార్ న్యూస్): పది పరీక్షలకు సుమారు 60 రోజుల సమయం ఉందని, ఈ సమయాన్ని సమర్థమంతంగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుంటే గొప్ప ఫలితాలను సాధించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యా శాఖ అధికారి రాజేశ్వర్, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ విద్యా శాఖకు సంబంధించి పలు అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాంప్లెక్స్ హెచ్ఎంల పరిధిలో ఉన్న పాఠశాలల హెచ్ఎంలతో సమీక్షలు నిర్వహించాలని, పదిలో నిదానంగా ఉన్న విద్యార్థులను గుర్తించి, వారి వృద్ధి కొరకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు విద్యార్థులచే అన్ని సబ్జెక్టులను చదివించి, సాధన చేయించాలని, అలాగే విద్యార్థుల చేతి రాతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా మెరుగైన ఫలితాలను రాబట్టవచ్చని వివరించారు. ప్రతి రోజు విద్యార్థుల ప్రగతిని పరిశీలించాలని, ఫిబ్రవరిలో జరగబోయే ఎఫ్ఎల్ఎస్ పరీక్షలో మూడవ తరగతి విద్యార్థులు మంచి సామర్థ్యాలను చూపాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు, విద్యార్థులను సన్నద్ధం చేయాలని, జిల్లాను ముందంజలో ఉంచేందుకు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో వారి పురోగతి గురించి చర్చించాలని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిగత, మానసిక స్థితిగతులను నిత్యం పరిశీలిస్తూ, వారి తల్లిదండ్రులతో తెలుసుకోవాలని, వారికి వేకప్ ఫోన్ కాల్స్ చేయాలని, ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఇంగ్లీషు సబ్జెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు ఇంగ్లీషు భాష నైపుణ్యతపై మెలకువలు నేర్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీజీ మందుల శ్రీరాములు, సైన్స్ అధికారి అప్పారావు, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ పూర్ణచందర్, ఏఎస్సీ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, జనవరి 06 (తీన్మార్ న్యూస్): ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్పష్టం చేశారు. తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలన్నారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఓటరు జాబితాపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్ఓలతో మ్యాపింగ్ ను పక్కాగా జరిపించాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా పూర్తి వివరాల పరిశీలన జరపాలని ఆదేశించారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదని, ఒత్తిళ్ళు, ప్రలోభాలకు లొంగకుండా పూర్తి పారదర్శకంగా జాబితా ఉ ండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉండరాదన్నారు. కొత్తగా విలీనం అయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవిన్యూ. అనిల్ కుమార్, డిపిఓ హరి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సిపిఓ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి మారినేని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేష్ నాయుడు, అజయ్, శ్యామ్, రాజమౌళి, బొమ్మ వెంకటేశ్వర్లు, ఫరీద్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# పది పరీక్షల్లో మెరుగైన ఫలితాల దిశగా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, జనవరి 06 (తీన్మార్ న్యూస్): పది పరీక్షలకు సుమారు 60 రోజుల సమయం ఉందని, ఈ సమయాన్ని సమర్థమంతంగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుంటే గొప్ప ఫలితాలను సాధించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యా శాఖ అధికారి రాజేశ్వర్, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ విద్యా శాఖకు సంబంధించి పలు అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాంప్లెక్స్ హెచ్ఎంల పరిధిలో ఉన్న పాఠశాలల హెచ్ఎంలతో సమీక్షలు నిర్వహించాలని, పదిలో నిదానంగా ఉన్న విద్యార్థులను గుర్తించి, వారి వృద్ధి కొరకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు విద్యార్థులచే అన్ని సబ్జెక్టులను చదివించి, సాధన చేయించాలని, అలాగే విద్యార్థుల చేతి రాతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా మెరుగైన ఫలితాలను రాబట్టవచ్చని వివరించారు. ప్రతి రోజు విద్యార్థుల ప్రగతిని పరిశీలించాలని, ఫిబ్రవరిలో జరగబోయే ఎఫ్ఎల్ఎస్ పరీక్షలో మూడవ తరగతి విద్యార్థులు మంచి సామర్థ్యాలను చూపాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు, విద్యార్థులను సన్నద్ధం చేయాలని, జిల్లాను ముందంజలో ఉంచేందుకు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో వారి పురోగతి గురించి చర్చించాలని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిగత, మానసిక స్థితిగతులను నిత్యం పరిశీలిస్తూ, వారి తల్లిదండ్రులతో తెలుసుకోవాలని, వారికి వేకప్ ఫోన్ కాల్స్ చేయాలని, ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఇంగ్లీషు సబ్జెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు ఇంగ్లీషు భాష నైపుణ్యతపై మెలకువలు నేర్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీజీ మందుల శ్రీరాములు, సైన్స్ అధికారి అప్పారావు, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ పూర్ణచందర్, ఏఎస్సీ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.


# రవాణాశాఖ అధికారుల ఆధ్వర్యంలో స్కూల్ బస్సుల తనిఖీ



ములుగు, జనవరి 06 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో గల బిట్స్ పాఠశాలలో రవాణాశాఖ అధికారులు స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరిగింది అదేవిధంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ మీద అవగాహన కలిగి ఉండాలని రవాణా శాఖ అధికారి బారాగాడి శ్రీనివాస్ తెలియజేశారు. దీంతోపాటు రోడ్డు భద్రత పట్ల మరియు ట్రాఫిక్ రూల్స్ పట్ల విద్యార్థులకు క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలో 80 మంది విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు విద్యార్థులకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు బారాగాడి శ్రీనివాస్ వై.వినోద్ రెడ్డి మరియు రవాణా శాఖ సిబ్బంది బిట్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మహిళల కోసం మహిళలతో ఏర్పడినది ఇందిరా మహిళా డైరీ**

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



హనుమకొండ, జనవరి 06 (తీన్మార్ న్యూస్): మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు డిఆర్ డిఏ అధికారులు మరియు పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తి తరల సహకార సమాఖ్య లిమిటెడ్ చీఫ్ ప్రమోటర్లతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అంటే ఆత్మవిశ్వాసానికి, నమ్మకానికి ప్రతిరూపమని అన్నారు. మనందరికీ భయం బాధ్యత ఉంటేనే ముందుకు వెళ్తామన్నారు. పరకాల ఇందిరా మహిళా డైరీకి ప్రస్తుతం10వేల మందికి పైన సభ్యత్వం, వాటదనం కట్టి ఉన్నారని అన్నారు. గేదలు లేని వారికి సబ్సిడీతో లోన్లు, గడ్డి విత్తనాలు ఇప్పిస్తామని, మందులు, తక్కువ ధరలో దాన, గేదెల పెంపకం, డైరీ నిర్వహణ తదితర సౌకర్యాలను ఇప్పిస్తామన్నారు. వెటర్నరీ వైద్యుల సేవలు ప్రతి గ్రామంలో ఉండేలా చర్యలు చేపడతామన్నారు. ముల్కనూరు డైరీ కి సంబంధించిన వారితో శిక్షణ ఇప్పిస్తామని, పశువులకు సంబంధించిన అన్ని విషయాలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. 70 సంవత్సరాల లోపు మహిళలు సభ్యత్వం తీసుకోవడానికి అర్హులని తెలిపారు. చిన్న రైతులు, చిన్న కుటుంబాలు అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పరకాల ఇందిరా మహిళా డైరీ కృషి చేస్తుందని అన్నారు. మొత్తం డైరీ పరిధిలో 58 పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఉన్నాయని అన్నాడు. డైరీ కి సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోకి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

# ఓటరు జాబితా రూపకల్పనలో తప్పిదాలు ఉండకూడదు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, జనవరి 06 (తీన్మార్ న్యూస్): పొరపాట్లులేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ కు సంబంధించి అభ్యంతరాల పై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపుల పై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడవిగన్న ములుగు పాట సభను విజయవంతం చేయండి

**హాజరుకానున్న ప్రముఖ రచయితలు కళాకారులు.**



ములుగు, జనవరి 06 (తీన్మార్ న్యూస్): ఈనెల 8 గురువారం రోజున పత్తిపల్లి రోడ్డు రామాలయం టెంపుల్ గ్రౌండ్ లో జరగనున్న అడవిగన్న ములుగు పాట విడుదల సభను ప్రజలు ప్రజాస్వామ్యకు వాదులు విద్యార్థి మేధావులు ఉద్యమకారులు ప్రజా కుల సంఘాల, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై పాటను విని గాయకులను ఆశీర్వదించి కళలను ప్రోత్సహించాలని పేరుపేరునా కోరారు. ప్రకృతి పర్యాటకం విప్లవ నేపథ్య చారిత్ర గలిగిన ములుగు నేపథ్యన్ని గుర్తుచేస్తూ స్థానిక కళాకారులు పాడిన మొట్టమొదటి ములుగు జిల్లా పాట రిలీజ్ ఈవెంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. చరిత్రను నిర్మాణాలను వెలికి తీయడం చరిత్రను రికార్డు చేయడం చరిత్రను ప్రపంచానికి పరిచయం చేయడం కళాకారుల బాధ్యత. ఈ నేపథ్యంలోనే ఇంత విలువైన ములుగు జిల్లాను పాట ద్వారా ప్రపంచానికి పరిచయం చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. గీత రచయిత శరత్చంద్ర గడ్డం రచించిన ఈ పాటను 8 మంది స్థానిక కళాకారులు పాడగా దీనికి భరత్ మేకల వినసొంపైన సంగీతం సమకూర్చారు. కళా సంఘ అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న మాట్లాడుతూ తిరుగుబాటు గుణమున్న ములుగు గడ్డంమీద ఉన్న కళాపోషకులు కళాభిమానులు అందరూ ఈ పాటను ఆదరించాలని, జిల్లా కేంద్రంలో 8వ తేదీన జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేరుపేరునా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారులు రాగుల శంకర్, గోల్కొండ బుచ్చన్న, పొలిపాక యాకయ్య, రహీమోద్దీన్, రేలా కుమార్, మోతె రమేష్, పత్తిపల్లి రాజేందర్, పాట నిర్మాత కోరె అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్‌కు జిల్లాలో విశేష స్పందన

**15 రోజుల వ్యవధిలోనే 1,15,972 యూరియా బ్యాగుల కొనుగోలు**

**యూరియా యాప్.. రైతులకు భరోసా...**

**వ్యవసాయానికి బలమైన మద్దతు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



జనగాం జిల్లా, జనవరి 06 (తీన్మార్ న్యూస్): రైతులకు అవసరమైన యూరియాను పారదర్శకంగా, సమయానుకూలంగా అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ ద్వారా జనగాం జిల్లాలో యూరియా బుకింగ్, విక్రయ ప్రక్రియ విజయవంతం గా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాప్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లో రైతుల నుండి విశేష స్పందన లభించిందని, యూరియా పంపిణీ వ్యవస్థ మరింత క్రమబద్ధంగా అమలవుతున్నట్లు పేర్కొన్నారు.

**జిల్లా స్థాయి గణాంకాలు (ఇప్పటివరకు):**

- మొత్తం PPBs బుకింగ్ చేసిన రైతులు: 35,505
- మొత్తం యూరియా బ్యాగులు బుక్ చేయబడినవి: 1,15,972
- మొత్తం యూరియా బ్యాగులు విక్రయించినవి: 1,06,229
- ప్రస్తుతం బుకింగ్‌కు అందుబాటులో ఉన్న బ్యాగులు: 16,849
- ఈ గణాంకాలు జిల్లాలో యూరియా సరఫరా, విక్రయాలు సాఫీగా, నియంత్రిత విధానంలో కొనసాగుతున్నాయని స్పష్టంగా సూచిస్తున్నాయన్నారు
- యూరియా బుకింగ్ యాప్ పట్ల రైతాంగం సంతృప్తిగా ఉన్నారని... జనగాం జిల్లా లో కేవలం 15 రోజుల వ్యవధిలోనే రైతులు 1,15,972 యూరియా బ్యాగులను బుక్ చేయడం జరిగిందన్నారు
- ఇందులో 1,06,229 బ్యాగులను రైతులు తక్కువ సమయంలోనే కొనుగోలు చేయడం జరిగిందని....ఇది యాప్ రైతులకు ఎంత సులభంగా ఉపయోగపడుతున్నదనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తోంది" అని తెలిపారు.



**మండలాల వారీగా సమతుల్య పంపిణీ**

- జిల్లాలోని అన్ని మండలాల్లో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియాను సమతుల్యంగా పంపిణీ చేయడం జరుగుతోందని, ముఖ్యంగా జనగాం, దేవరుప్పుల, ఘనపూర్ (స్టేషన్), పాలకుర్తి, రఘునాథపల్లి, జాఫర్‌గఢ్ మండలాల్లో రైతులు యాప్ ద్వారా పెద్ద సంఖ్యలో బుకింగ్‌లు చేసుకున్నట్లు తెలిపారు

**రైతులకు సమయం, ఖర్చు ఆదా**

- వల్ల యూరియా పంపిణీ వ్యవస్థపై రైతుల విశ్వాసం మరింత పెరిగిందని అధికారులు తెలిపారు.
- జిల్లా యంత్రాంగం నిరంతరం యూరియా స్టాక్‌లు, బుకింగ్‌లు, విక్రయాలను పర్యవేక్షస్తూ, ఎక్కడా కొరత లేకుండా రైతుల అవసరాలను తీర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**యాప్ ద్వారా లభిస్తున్న ప్రయోజనాలు**

యూరియా బుకింగ్ యాప్ ద్వారా..

- రైతులు ముందుగానే యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం
- అవసరానికి మించి కొనుగోళ్లు నివారణ
- బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట
- పారదర్శకంగా, న్యాయంగా యూరియా పంపిణీ
- రైతులకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు
- యూరియాను తప్పనిసరిగా యూరియా బుకింగ్ యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలి
- బుకింగ్ ఐడీతో మాత్రమే అధికారిక విక్రయ కేంద్రాల నుండి యూరియా కొనుగోలు చేయాలి
- భూ సార పరీక్ష ఆధారంగా సిఫారసు చేసిన మేరకే యూరియా వినియోగించాలి

# ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలి





**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**

హనుమకొండ జిల్లా, జనవరి 06 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఇంగ్లీష్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రాం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆంగ్ల, తెలుగు, హిందీ భాష లో విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో ఆశించిన స్థాయిలో ప్రావీణ్యం చూపకపోవడంతో కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆంగ్ల భాష బోధనను మరింత ప్రభావవంతంగా నిర్వహించాలని, విద్యార్థుల చదువు నైపుణ్యాలను మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులతో ఇంగ్లీషులోనే మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. భోజన పదార్థాలను తనిఖీ చేశారు. మెనూను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజు గౌడ్, ఎంఈఓ నెహ్రూ, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు బయోచార్‌పై ఉచిత శిక్షణ : జిల్లా కలెక్టర్

**రైతులకు సువర్ణ అవకాశం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 06 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని రైతులకు ఆధునిక, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు మహారాష్ట్రకు చెందిన ప్రముఖ బయోచార్ నిపుణులు పరశురాం కైలాస్ అఖరే ఆధ్వర్యంలో బయోచార్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహించబడనుండగా, మొదటి రోజు హెచ్ ఎన్ టీ సి, గరిమెళ్ళపాడులో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రెండో రోజు శిక్షణ కార్యక్రమం (07-01-2026) బుధవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అగ్రికల్చర్ కాలేజ్, అశ్వరావుపేటలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బయోచార్ తయారీ విధానం, దాని ప్రయోజనాలు, మట్టిసారాన్ని పెంపొందించడంలో బయోచార్ పాత్ర, రసాయన ఎరువుల వినియోగం తగ్గించడం, పంట దిగుబడులు పెంచడం వంటి అంశాలపై రైతులకు ప్రత్యక్షంగా శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. బయోచార్ వినియోగం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు. జిల్లాలోని రైతులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. శిక్షణకు సంబంధించిన వివరాలు మరియు లొకేషన్ సమాచారం కోసం క్రింది వారిని సంప్రదించవచ్చని తెలిపారు. శిక్షణ వివరాలకు సంప్రదించవలసిన వారు : రాజు ఉ 92814 79565 డా. నాగ అంజలి ఉ 94927 31222 అగ్రికల్చర్ కాలేజ్, అశ్వరావుపేట

# బ్యాంక్ కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**బ్యాంక్ నిర్వహణ తీరు పై సమీక్ష సమావేశం**



హనుమకొండ జిల్లా, జనవరి 06 (తీన్మార్ న్యూస్): జిల్లా సహకార పరపతి బ్యాంక్ (డిసిసిబి ) కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లోని డిసిసిబి బ్యాంక్ ను డిసిసిబి చైర్ పర్సన్ హోదాలో కలెక్టర్ సందర్శించారు. అనంతరం డిసిసిబి బ్యాంక్ పరిధిలోని జిల్లా సహకార శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిసిసిబి కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బ్యాంక్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకుంటూ బ్యాంక్ సాధించిన రికవరీ లు ఎంత? సొంత డిపాజిట్లు ఎంత? బ్యాంకు ప్రాపర్టీలు ఏంటి? లోనింగ్ పాలసీ ఏమిటి? ఉద్యోగుల పని తీరు ఏ విధం గా ఉంది? తదితర విషయాలపై సమీక్షంచి సమ-ర్థవంతం గా చేపట్టుటకు దిశా నిర్దేశం చేశారు. బ్యాంక్ నిర్వహణ తీరు సమర్దవంతంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చట్ట ప్రకారం నిర్వహించాలని, బ్యాంక్ యొక్క పెర్ఫార్మెన్స్ ను పెంచుతూ పోవాలని, అదేవిధం గా బ్యాంక్ సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు. సమావేశం అనంతరం నూతన సం.2026 సందర్భం గా బ్యాంక్ రూపొందించిన క్యాలెండర్ ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డి సి ఓ సంజీవ రెడ్డి, జనగామ డి సి ఓ కోదండరాం, డి సి ఓ జయశంకర్ భూపాలపల్లి వాలు నాయక్, వరంగల్ డి సి ఓ నీరజ , బ్యాంక్ సి ఈ ఓ వజీర్ సుల్తాన్ డి పి ఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి

**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శన**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**





జనగాం జిల్లా, జనవరి 06 (తీన్మార్ న్యూస్): వివిధ రకాల రోగాలతో ఇబ్బంది పడుతూ వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించి, వారి మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వైద్య అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి, ఆసుపత్రిలోని ల్యాబ్‌లను, సీటి స్కానింగ్ గదిని, ప్రత్యేక వైకల్య గుర్తింపు, కార్డు కేంద్రం, ప్రత్యేక సామర్థ్యాల మూల్యాంకన కేంద్రం, డయాలసిస్ యూనిట్ , జరల్ వార్డును కలియ తిరిగారు అలాగే ఆసుపత్రిలో పై అంతఅస్తులో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం పనుల కలెక్టర్ పరిశీలించారు. రోగులతో మాట్లాడుతూ ఆరోగ్య స్థితిని పరిశీలించి, వారికి అందిస్తున్న వైద్య సేవలను తెలుసుకున్నారు. అందిస్తున్న మందుల గురించి తెలుసుకున్నారు. అలాగే ఎన్ని రోజుల నుండి వైద్యం పొందుతున్నారు, క్రమం తప్పకుండా సమయానిక భోజనం పెడుతున్నారా, భోజనం రుచికరంగా ఉన్నదా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్షలు చేశార అని ఆరా తీసారు. ఆసుపత్రిలో సమయానికి భోజనాలు ఏర్పాటు చేస్తున్నారని, రక్త పరీక్షలు నిర్వఅహణతో పాటు, మాత్రలు అందిస్తున్నారని చికిత్స పొందుతున్న షేషెంట్లు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చిన షేషెంట్లు పూర్తిస్థాయి కోలుకునే వరకు నిరంతర పర్యవేక్షణ చేసి, సమగ్రమైన వైద్య సదుపాయాలు అందించాలని వైద్య అధికారులకు కలెక్టర్ సూచించారు. అలాగే హాస్పటల్‌లో సరిపడ మందులు నిల్వ ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను ఎప్పుఅఅప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డియంఇ డా. వి. రాజలింగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. _. మల్లిఖార్జున రావు. ఆర్‌యంఓ డా. లక్ష్మనారాయణ, ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది తతరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ( డ్రాఫ్ట్) ఓటర్ల జాబితా పై సమీక్ష

**ఒక వార్డ్ నుండి మరో వార్డ్‌కు మార్పుకు ఫారం-8 దరఖాస్తు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగాం జిల్లా, జనవరి 06 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంతో ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ల జాబితా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అభ్యర్థి (ఓటరు) నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. మంగవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఓటర్ల జాబితా అభ్యంతరాలపై జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్షంచారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు పలు సందేహాలు, అభ్యంతరాలు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థి (ఓటరు) గతంలో ఒక వార్డ్‌లో ఓటరుగా నమోదు అయి ఉండి, ప్రస్తుతం వేరే వార్డులో నివాసం ఉంటే ఆ వార్డుకు ఓటు మార్చుకోవాలంటే ఫారం -8 లో సంబందిత పత్రాలను జతపర్చి స్వయంగా దరఖాస్తుదారులు ఈ నెల 7వ తేది ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు జనగామ మున్సిపల్ కార్యాలయంలో సమర్పిస్తే, అట్టి దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరిస్తామని అన్నారు. అలాగే మార్పులు, చేర్పులు, మృతి చెందిన వారి, రెండుచోట్ల ఓట్లు ఉన్నట్లయితే అట్టి వాటిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తే వాటిపై ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తుది జాబితాను ఈ నెల 10వ తేదిన ప్రకటిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘన్‌పూర్, జనగామ ఆర్‌డిఓలు వెంకన్న, గోపిరామ్, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలను సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 06 (తీన్మార్ న్యూస్): మున్సిపాలిటీ ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు, లిఖితపూర్వకంగా నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కోరారు. మంగళవారం ఐ డి ఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 01-10-2025 నాటికి ఓటరుగా నమోదు అయిన ప్రతి వ్యక్తిని ఎపిక్ కార్డులో పేర్కొన్న చిరునామా ఆధారంగా ఆయా డివిజన్‌లకు సంబంధించిన ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని తెలిపారు. ము-సాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఈ నెల 9వ తేదీ వరకు స్వీకరించే అభ్యంతరాలను పూర్తిగా పరిశీలించి, పరిష్కరించిన అనంతరం 10వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీల పరిధిలోని మొత్తం 106 వార్డులకు గాను 1,85,750 మంది ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటరు జాబితాను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ జాబితాలో పేరు, చిరునామా, వార్డు, ఇతర వివరాల్లో ఏవైనా పొరపాట్లు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులకు వేర్వేరు వార్డుల్లో ఓట్లు నమోదై ఉండటంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు వార్డుల్లో నమోదు అయి ఉంటే, సంబంధిత దరఖాస్తుల ఆధారంగా వాటిని సరిచేసే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, అశ్వరావుపేట మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సిపిఎం తులసీరామ్, బిజెపి నోముల రమేష్, సిపిఐ శ్రీనివాస్, జే ఎస్ పి సందీప్, ఐ ఎన్ సి లక్ష్మణ్ అగర్వాల్, టిడిపి కళ్యాణ లక్ష్మపతి, బీఎస్పీ శంకరయ్య, ఏ ఏ పి రమేష్ తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కుంజా సూర్య

**ఆర్థికసాయం అందచేసి, ప్రగాఢ సానుభూతి**



వెంకటాపూర్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): మంగళవారం వెంకటాపూర్ (రామప్ప)మండలంలోని నర్సాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డొడ్డే.పైడయ్య మరణించగా, వారి పార్థివదేహానికి పూలమాలవేసి, వారి కుటుంబానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య ఆర్థికసాయం చేసి, నివాళులు అర్పించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామకమిటీ అధ్యక్షులు బొచ్చు అశోక్, మాజీ సర్పంచ్-పాముకుంట్ల భద్రయ్య, సీనియర్ నాయకులు బొచ్చు సమ్మయ్య, చిలువేరు రాజేందర్, మైస భిక్షపతి, యువజన కాంగ్రెస్ నాయకులు అప్పిడి.మహిపాల్ రెడ్డి, నరేష్, తిరుపతి (మొండయ్య), మేకల రాజేష్, కన్నం మహేందర్, బండి రమేష్, గణేష్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహన విప్లవం




హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): పీఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని త్వరలోనే కొత్తగా 2800 ఈవీ బస్సులు వస్తున్నాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. వాటితో పాటు వరంగల్ మున్సిపాలిటీకి 100, నిజామాబాద్ మున్సిపాలిటీకీ కేంద్ర ప్రభుత్వ స్కీమ్ ద్వారా 50 బస్సులు రాబోతున్నాయని తెలిపారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన మంత్రి తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ (ఎలక్ట్రిక్ వెహికల్) పాలసీని తీసుకువచ్చామని వెల్లడించారు. ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడుపోయాయన్నారు. ఈవీ వాహనాల బ్యాటరీ సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు తీసుకుంటున్నాయని, చార్జింగ్ స్టేషన్ల సంఖ్య కూడా పెంచేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గేటెడ్ కమ్యూనిటీలలో చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టామన్నారు.

**ఉద్యోగులకు 20 శాతం డిస్కౌంట్:**



ఈవీ పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ. 900 కోట్ల పన్ను ప్రభుత్వానికి నష్టం జరిగినప్పటికీ ఈవీ పాలసీ ముందుకు తీసుకుపోవాలని ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈవీ వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఇవ్వాలని కంపెనీలను ఈ సందర్భంగా కోరామని చెప్పారు. ఎంఎన్‌సీ కంపెనీలు, పాఠశాలలు తమ వాహనాల్లో 25 నుంచి 50 శాతం వరకు ఈవీ వాహనాలు కొనుగోలు చేసేలా నిర్భంద విధానం తీసుకువచ్చేలా ప్రణాళిక ఆలోచిస్తామన్నారు. ప్రభుత్వ వాహనాల్లో కూడా 25-50 శాతం ఈవీ వాహనాలు కొనుగోలు చేసే ఆలోచన ప్రభుత్వంలో జరుగుతోందన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జీవో తీసుకు వచ్చామన్నారు. ప్రజలకు మార్గదర్శకంగా ఉండేందుకు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఈవీ వాహనాల్లో ప్రయాణించాలని కోరారు. హైదరాబాద్ లో పొల్యూషన్ తగ్గించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఇందులో భాగంగా నగరంలో ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను ఈవీలుగా మార్చే రెట్రో ఫిట్టింగ్ అంశంపై ఇటీవల సీఎం సమీక్ష నిర్వహించారని చెప్పారు.

# సింగరేణి, విద్యుత్ కార్మికులకు వరం



హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): సింగరేణి కార్మికుల సంక్షమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం ఆయన శాసనసభలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభత్వం, సంస్థపై భారం పడకుండా సింగరేణి కార్మికులందరికీ రూ.1 కోటి విలువైన ప్రమాద బీమా అందిస్తున్నామని అన్నారు. సింగరేణితో పాటు విద్యుత్ శాఖలో ఉన్న అన్ని డిస్కమ్స్‌లో పని చేస్తున్న కార్మికులందరికీ ఇది వర్తింపజేస్తున్నామని తెలిపారు. కార్మికుల భద్రతకు భరోసా కల్పిస్తూ బ్యాంకుల ద్వారానే రూ.కోటి ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలులోకి తీసుకువస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. విశ్రాంత ఉద్యోగులకు ఇళ్ల నిర్మాణం, స్థల కేటాయింపుల అంశాన్ని బోర్డులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు.

**భవిష్యత్తులో అన్ని శాఖల ఉద్యోగులకు**

ప్రతి ఉద్యోగి భద్రతా హక్కును కాపాడే ప్రజా ప్రభుత్వంగా, భవిష్యత్తులో రాష్ట్రంలో పనిచేస్తున్న అన్ని శాఖల ఉద్యోగులకు రూ. 1 కోటి విలువైన ప్రమాద బీమా సదుపాయం కల్పించే కృషి చేస్తున్నామని తెలిపారు. మార్చి నెలకల్లా సింగరేణి ఆస్పత్రుల్లో డాక్టర్లు, సిబ్బందిని భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ ల్యాబ్ ని కూడా ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం అన్నారు. అలాగే తెలంగాణ రైజింగ్-2047 కు సంబంధించిన పత్రాన్ని సభలో ప్రవేశపెడుతున్నట్లు భట్టి తెలిపారు. ఈ పత్రం రాష్ట్ర భవిష్యత్తుకు దశ దిశ నిర్దేశం చేస్తుందని వెల్లడించారు.

# రాష్ట్రంలో మళ్ళీ రాబందుల కాలం

మొదటి పేజీ తరువాయి



పరోక్షంగా స్పందించారు. మంగళవారం జనగామలో కేటీఆర్ పర్యటించారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ ఏ కుటుంబంలో అయినా గొడవలు ఉండటం సహజం. ఇప్పుడు పరిస్థితుల్లో అయితే సర్వసాధారణం. గొడవలు జరిగినప్పుడు అలుగుడు, గులుగుడు ఉంటాయి సర్దుకుపోవాలి. లేదంటే కాంగ్రెస్ నేతలకు సందు దొరుకుద్ది: అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**చలిలో ఎదురుచూపు**

అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. :ఈ ముఖ్యమంత్రికి ఏం తెల్వదు మూటలు మోసుడు తప్ప ఏం తెల్వదు. నీళ్ల గురించి, ప్రాజెక్టుల గురించి కేసీఆర్‌కే పాఠాలు చెబుతున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయిపోయింది. ప్రజలను నిండా ముంచాడు. రైతుల పరిస్థితులు అగమ్యగోచరంగా తయారయ్యాయి. యూరియా కోసం చలిలో ఎదురు చూస్తున్నారు. ఎనకటి రోజులు తెస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు, అదే రాబందు కాలం రేవంత్ రెడ్డి తెచ్చి చూపించాడు. గ్రామాల్లో రేవంత్ రెడ్డిని నోటికొచ్చినట్లు తిడుతున్నారు. వీటిని డైవర్ట్ చేసేందుకు తిరిగి కేసీఆర్‌ను తిడుతున్నారు.

**అగ్రస్థానంలో నిలిపినందుకా?**

ఇంటింటికీ నీళ్లు ఇచ్చినందుకు, ఆసరా పెన్షన్లు పెంచి ఇచ్చినందుకు, రైతుబంధు ఇచ్చినందుకు, రైతుబీమా ఇచ్చినందుకు, సాగునీటి ప్రాజెక్టులు కట్టి దేశంలోనే పంటల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిపినందుకు, తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు కేసీఆర్‌ని అలా అంటున్నాడా అనేది తెలియడం లేదు. ఆడబిడ్డలకు బతుకమ్మ చీర పెట్టే ముఖం లేని రేవంత్ రెడ్డి, ఆడబిడ్డలకు నెలకు 2500 ఇవ్వలేని రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తా అంటున్నాడు. ఇప్పటికైనా కాంగ్రెస్ మోసాలను పసిగట్టండి: అని ప్రజలను కేటీఆర్ కోరారు.

# ఆధార్ వినియోగదారులకు షాక్

న్యూ ఢిల్లీ, జనవరి 06 (తీన్మార్ న్యూస్): ఆధార్ కార్డు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడానికి యూనిక్ ఐడెంటిఫికేషన్ అథరిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ఉంది. ఇందులో భాగంగానే పేపర్‌లెస్ ఆధార్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కొత్తగా ఆధార్ యాప్ కూడా ప్రవేశపెట్టింది. ఇపుడు తాజాగా ఆధార్ పీవీసీ కార్డు కోసం సర్వీస్ ఛార్జీని రూ.50 నుంచి రూ.75కి పెంచింది. పెరిగిన పీవీసీ కార్డు సర్వీస్ ఛార్జీలలో ట్యాక్స్, డెలివరీ ఛార్జీలు ఉన్నాయి. 2020లో ఈ సేవ ప్రవేశపెట్టిన ధర పెంచడం ఇదే మొదటిసారి. 2026 జనవరి నుంచి ఆధార్ పీవీసీ పొందాలనుకుంటే వినియోగదారులు కొత్త ఛార్జీలు చెల్లించాల్సిందే. myAadhaar వెబ్‌సైట్ లేదా mAadhaar మొబైల్ యాప్ అప్లై చేసుకొనే వినియోగదారులకు కూడా ఇవే ఛార్జీలు వర్తిస్తాయి. సంవత్సరం జనవరి 1 నుండి కొత్త ధర అమలులోకి వచ్చిందని ఉడై తెలిపింది. ధర పెరుగుదలకు కారణం పీవీసీ ఆధార్ కార్డు ధరల పెరుగుదలకు కారణం నిర్వహణ ఖర్చులు పెరగడం అని యూనిక్ ఐడెంటిఫికేషన్ అథరిటీ ఆఫ్ ఇండియా వెల్లడించింది. కొన్నేళ్లుగా ఆధార్ పీవీసీ కార్డ్ ఉత్పత్తి, పంపిణీకి సంబంధించిన మెటీరియల్స్, ప్రింటింగ్, సురక్షత డెలివరీ, లాజిస్టిక్స్ ఖర్చు పెరిగింది. దీనివల్ల ఛార్జీలు పెంచినట్లు సంస్థ స్పష్టం చేసింది.

# వరంగల్ కోట ఆక్రమణలపై సీఎంకు కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి, బీజేపీ ఎంపీ జి. కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. వరంగల్ కోట పరిధిలోని భూముల ఆక్రమణలు, అక్రమ కట్టడాల అంశంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన వరంగల్ కోట భూముల్లో జరుగుతున్న అక్రమాలను గుర్తించి వెంటనే తొలగించాలని సీఎంను కోరారు.

**పురావస్తు శాఖకు అప్పగించాలి**

కోట భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేసి, ఆ భూములను పురావస్తు శాఖ (ఏఎస్ఐ)కు అప్పగించాలని లేఖలో పేర్కొన్నారు. దేశ వారసత్వ సంపదను పరిరక్షంచడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. వరంగల్ కోట వంటి చారిత్రక కట్టడాలు నిర్లక్ష్యనికి గురవుతున్నాయని, అక్రమ ఆక్రమణల వల్ల వాటి అసలు స్వరూపం దెబ్బతింటోందని కిషన్‌రెడ్డి తెలిపారు. వరంగల్ కోట పరిరక్షణకు ఏఎస్ఐ చేపడుతున్న చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అక్రమాలకు అడ్డుకట్ట వేసి, కోట పరిసరాలను పరిరక్షస్తే భవిష్యత్ తరాలకు విలువైన వారసత్వాన్ని అందించినట్లవుతుందని ఆయన లేఖలో స్పష్టం చేశారు.



# హైదరాబాద్ భవిష్యత్తు కోసం హిల్ట్ పాలసీ

మొదటి పేజీ తరువాయి

భూమార్పిడిగా చూస్తున్నారని కానీ ఈ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం నివాస ప్రాంతంగా మారుతోందన్నారు. హిల్ట్ పాలసీ విషయంలో సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తామన్నారు. మాపై బురద చల్లాలని, విమర్శలు చేసేవారు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. రేపటి భాగ్యనగరం కోసం రాజకీయాలు పక్కన పెట్టాలని పిలుపునిచ్చారు.

**బేసిక్స్ తెలియకుండానే బీఆర్ఎస్, బీజేపీ విమర్శలు:**

హిల్ట్ పాలసీ బయటకు రాకముందే విమర్శలు చేస్తున్నారని, బేసిక్ సమాచారం తెలియకుండా బీఆర్ఎస్, బీజేపీ విమర్శలు చేస్తోందని దుయ్యబట్టారు. ప్రభుత్వ భూములు అడ్డగోలుగా ఇస్తున్నారని మాట్లాడుతున్నారు. కానీ దశాబ్దాల కిందటే గత ప్రభుత్వాలు వారికి భూములు అమ్మేశాయి. పారిశ్రామిక వేత్తల భూములు ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారన్నారు. హిల్ట్ పాలసీ కింద ఆరు నెలల గడువు ఇస్తాం. స్వచ్ఛందంగా ముందుకొస్తేనే భూములు కన్వర్ట్ చేస్తామన్నారు. పారదర్శకంగా ముందుల్లేలా పాలసీ తీసుకొచ్చామని 2013లోనే రెడ్ అండ్ ఆరెంజ్ ఇండస్ట్రీస్ ఔటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలించాలని జీవో ఇచ్చారన్నారు. గతపాలకులు కూడా కేబినెట్ సబ్ కమిటీ వేశారని గతంలో భూములు కన్వర్ట్ చేస్తుంటే బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ పార్కులకు బీఆర్ఎస్ నేతలు వెళ్లినా వారిని ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. ల్యాండ్ కన్వర్షన్కు ఫీజు తగ్గించాలని పారిశ్రామిక వేత్తలు మమ్మల్ని కోరుతున్నారని చెప్పారు. హైదరాబాద్ గ్రిడ్ పాలసీ అని 2020లో తీసుకొచ్చాం. గ్రిడ్ పాలసీ కింద 11 ఇండస్ట్రియల్ ప్రాంతాలను ఐటీ కారిడార్లుగా మార్చాలని ప్రయత్నించారు. కానీ నాడు ఎవ్వరూ ముందుకు రాలేదు. లీజు ల్యాండ్ ను ఫ్రీ హోల్డ్ చేసిన గత పాలకులు మమ్మల్ని ప్రశ్నిస్తారా? అని నిలదీశారు. గత ప్రభుత్వంలో ఏం జరిగిందో కవిత సోమవారం సభలో మాట్లాడారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ భూవినియోగ మార్పిడి విషయంలో ఏ రకమైన విచారణ జరిపించాలో సీఎం నిర్ణయం తీసుకుంటారన్నారు. ఈ అక్రమాల విషయంలో ఎవ్వరిని వదిలే ప్రసక్తే లేదన్నారు.



**ఇప్పటికీ మేల్కొకపోతే కష్టమే:**

ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపు తరలిస్తాని చెప్పారు. జీడిమెట్ల, ఉప్పల్, సనత్ నగర్, చర్లపల్లి, ప్రాంతాలు ఇండస్ట్రియల్ జోన్లుగా ఉండేవి. ఒకప్పుడు ఈ ప్రాంతాలు జనావాసాలకు దూరంగా ఉండేవి. కానీ ఈ 50 ఏళ్లలో హైదరాబాద్ మహానగరంగా విస్తరించింది. ఒకప్పుడు నగర శివారు ప్రాంతాలు ప్రస్తుతం రెసిడెన్షియల్ కాలనీస్ గా మారాయి. నాడు ఫ్యాక్టరీకి ఇంటికి మధ్య కిలోమీటర్ దూరం ఉంటే ఇప్పుడు ఫ్యాక్టరీ గోడకు ఆనుకునే ఇంటి గోడ ఉంటోంది. పరిశ్రమల నుంచి వచ్చే పొగను ప్రత్యక్షంగా పీలుస్తున్నారు. పరిశ్రమలు, రెసిడెన్షియల్ ప్రాంతాలకు మధ్య బఫర్ జోన్లు లేకుండా పోయాయన్నారు. బఫర్ జోన్లు లేకపోవడం వల్లే ఎల్జీ పాలిమర్స్, భోపాల్ గ్యాస్ దుర్ఘటనలు జరిగాయన్నారు. నగంరలోని భూగర్భజలాల్లో విషపూరిత పదార్థాలు ఉన్నాయని, పారిశ్రామిక రసాయనాల వల్లే భూగర్భజలాల్లో విషపూరిత పదార్థాలు చేరాయన్నారు. ఇప్పటికీ మేల్కోకపోతే హైదరాబాద్ కూడా ఢిల్లీ పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రతి ఇంటికీ ఒక ఆసుపత్రి ఉంటుందని అందువల్ల హిల్ట్ పాలసీ విషయంలో సభ్యులు రాజకీయాలు పక్కన పెట్టాలన్నారు.

**ఆత్మవిమర్శ చేసుకోండి:**

చైనాలో బ్లూ స్కై పాలసీ ద్వారా భారీ పరిశ్రమలను నగరం అవతలి వైపునకు తరలించారని, పారిశ్రామిక ప్రగతి కంటే ప్రజల ప్రాణాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు సైతం చెప్పిందని గుర్తు చేశారు. ఢిల్లీలోని నివాసాల మధ్య ఉన్న 168 పరిశ్రమలను తరలించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని సుప్రీంకోర్టు తీర్పు ప్రాతిపదికన హిల్ట్ పాలసీ తీసుకొచ్చామన్నారు. పూర్వీకులు స్వచ్ఛమైన ప్రకృతిని వారసత్వంగా అందించారు. రేపటి తరానికి స్వచ్ఛమైన ప్రకృతిని అందజేస్తున్నామా లేదా అని ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. మనం వారసత్వంగా ఇచ్చిన సంపద వారి ప్రాణాలను కాపాడుతుందా అని ప్రశ్నించారు.

# సామాజిక తెలంగాణ కోసం కలిసి నడుద్దాం



హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): సామాజిక తెలంగాణ సాధన కోసం కలిసి నడుద్దామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తెలంగాణ అస్తిత్వం కోసం పనిచేసే పార్టీ అవసరం ఉందని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు ప్రజా సంఘాలు, ఉద్యోగ, కుల సంఘాలు, వివిధ యూనివర్సిటీల విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవితని కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కవితకి సంఘీభావం తెలిపేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జాగృతి కార్యకర్తలు, అభిమానులు, వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి, కుల సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి కార్మికులు, ఉద్యమకారులు తరలివచ్చారు. తెలంగాణ కోసం మీ ఆధ్వర్యంలో రాబోయే పార్టీకి మా మద్దతు ఉంటుందని వారంతా కవితకి భరోసా ఇచ్చారు. సింగరేణి కార్మికులు, హెచ్ఎంఎస్, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, బీసీ సంఘం, అన్ని యూనివర్సిటీల విద్యార్థి సంఘాలు, తొలి మరియు మలి దశ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ, ఉద్యమకారుల జేఏసీ స్టేట్ కమిటీ, తెలంగాణ పొలిటికల్ జేఏసీ, ఆటో యూనియన్ నాయకులు, మహిళా సంఘాలు, కుల సంఘాల నాయకుల బాధ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కవితని కలిసిన వారిలో ఉన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకూడదు



హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): రాబోయే వేసవిలో ఎక్కడా నీటి కొరత రాకుండా రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రజలకు తాగునీరు అందించడమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థపై ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో మంగళవారం మంత్రి సీతక్క ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమస్యలు వచ్చాక స్పందించడం కంటే, రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పంపు సెట్లు పాడైతే వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. స్వలాభం కోసం అనవసరంగా కొత్త బోర్లు వేయాలని ప్రోత్సహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**మేడారం కోసం ప్రత్యేక అధికారులు:**

మేడారం మహా జాతరలో తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 10వ తేదీన మేడారంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మేడారం జాతర సందర్భంగా మిషన్ భగీరథ సిబ్బంది తరపున ఈఎన్సీ కృపాకర్ రెడ్డికి మంత్రి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# ఎల్ఐసీ నూతన సంవత్సర కానుక

న్యూ ఢిల్లీ, జనవరి 06 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) కొత్త ఏడాది ప్రారంభంలోనే రెండు కీలక కార్యక్రమాలను చేపట్టింది. సరికొత్త బీమా పాలసీని తీసుకురావడంతో పాటు, గడువు ముగిసిన పాలసీల పునరుద్ధరణ కోసం ప్రత్యేక క్యాంపెయిన్‌ని కూడా ప్రారంభించింది. కొత్త పాలసీకి సంబంధించి ఃజీవన్ ఉత్సవ్ః పేరుతో సింగిల్ ప్రీమియం ప్లాన్‌ను ఎల్ఐసీ అందుబాటులోకి తెచ్చింది. ఈ ఏడాది జనవరి 12 నుంచి ఈ పాలసీని కొనుగోలు చేయవచ్చని, ఇది నాన్-పార్టిసిపేటింగ్, నాన్‌లింక్డ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, పూర్తి జీవితకాలానికి బీమా అందించే ప్లాన్. ప్రస్తుతానికి ఎల్ఐసీ ఈ పాలసీ ప్రీమియం, ఇతర వివరాలను వెల్లడించలేదు. గతంలో ఇదే పేరుతో తెచ్చిన పాలసీకి మార్పులు చెసి, సింగిల్ ప్రీమియంగా తెచ్చినట్టు తెలుస్తోంది. ఈ పాలసీని తీసుకుంటే జీవితాంతం ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. గతేడాది, ఎల్ఐసీ ప్రొటెక్షన్ ప్లస్, ఎల్ఐసీ బీమా కవచ్, ఎల్ఐసీ జన్ సురక్షన్-ప్లాన్, ఎల్ఐసీ బీమా లక్ష్మ, ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్ వంటి పాలసీలను తీసుకొచ్చింది.





**ప్రత్యేక క్యాంపెయిన్**

గడువు ముగిసి లాప్స్ అయిన తమ బీమా పాలసీలను పునరుద్ధరించేందుకు ప్రత్యేక రెండు నెలల క్యాంపెయిన్‌ను ఎల్ఐసీ ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్ జనవరి 1 నుంచి మార్చి 2 వరకు కొనసాగుతుంది. పాలసీదారులు తమ బీమా ప్రీమియంలను సమయానికి చెల్లించకుండా వదిలేసిన పాలసీలను రివైవ్ చేసుకునేందుకు ఇది సహాయపడుతుంది. ఈ పథకం కింద, ఎల్ఐసీ అనేక నాన్-లింక్డ్ పాలసీలకు ఆలస్య రుసుముపై తగ్గింపును అందిస్తోంది. పాలసీదారులు ఆలస్య రుసుముపై గరిష్టంగా రూ. 5,000 తగ్గింపుతో, 30 శాతం వరకు రాయితీ పొందవచ్చు. మైక్రో ఇన్సూరెన్స్ పాలసీల కోసం, ఎల్ఐసీ ఆలస్య రుసుములను 100% మాఫీ చేయనున్నట్టు అధికారిక ప్రకటనలో వెల్లడించింది. అయితే, గడువు ముగిసినప్పటికీ, ప్రీమియం చెల్లింపు కాలవ్యవధి మిగిలి ఉన్న పాలసీలను మాత్రమే ఈ క్యాంపెయిన్ ద్వారా పునరుద్ధరించుకోవచ్చు. అయితే, పునరుద్ధరణకు వైద్య, ఆరోగ్య పరీక్షలు అవసరమైతే, వాటిలో ఎలాంటి సడలింపు ఉండదు.

# హైకోర్టును ఆశ్రయించిన నటి రకుల్ ప్రీత్ సింగ్, సోదరుడు అమన్

## డ్రగ్స్ పెడ్లర్లతో సంబంధం లేదని అమన్ ప్రీత్ వాదన

## తదుపరి విచారణ జనవరి 9కి వాయిదా



హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): డ్రగ్స్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాడు. డ్రగ్స్ కేసులో ఏ7 గా ఉన్న అమన్ ప్రీత్ సింగ్ కు అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠాలతో సంబంధాలున్నట్లు విచారణలో తేలడంతో ప్రస్తుతం అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ క్రమంలో తనకు డ్రగ్స్ పెడ్లర్స్ తో సంబంధం లేదని వాదిస్తూ హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్ పై తదుపరి విచారణ ఈ నెల 9వ తేదీకి వాయిదా వేశారు. కాగా గత నెల 19న హైదరాబాద్ బంజారాహిల్స్ సమీపంలోని మాల్ వద్ద ఈగల్, మాసబ్‌ట్యాంక్ పోలీసులు మాదకద్రవ్యాలు రెయిడ్స్ నిర్వహించారు. ఈసందర్భంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న నితిన్ సింఘానియా, షర్నిక్ సంఘీలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 43.7 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల సెల్‌ఫోన్లలో దొరికిన సమాచారం ప్రకారం అమన్ ప్రీత్ సింగ్ నెలరోజుల వ్యవధిలో ఆరుసార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు నిర్ధారణకు వచ్చారు.

# మేడారం పర్యావరణ పరిరక్షణకు గవర్నర్ పిలుపు

## క్లీన్-గ్రీన్ మేడారం గోడపత్రిక ఆవిష్కరణ

## కాలుష్య నియంత్రణకు ఉచితంగా క్లాత్ బ్యాగుల పంపిణీ



హైదరాబాద్, జనవరి 06 (తీన్మార్ న్యూస్): తాజాగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మేడారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతయుతమైన పౌరులుగా క్లీన్ మేడారం, గ్రీన్ మేడారం, సేవ్ మేడారం నినాదాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రపంచ పర్యావరణ సంస్థకు సూచించారు. అందుకు తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన అన్నారు. ఈ మేరకు లోక్ భవన్లో ప్రపంచ పర్యావరణ సంస్థ సంబంధించిన గోడపత్రికను గవర్నర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఎవరూ చేయని పనిని ప్రపంచ పర్యావరణ సంస్థ వారు నిర్వహించడం అభినందనీయమన్నారు.

**క్లాత్ బ్యాగులను భక్తులకు ఉచితంగా అందజేయాలి**

ఆదివాసీ గిరిజన మేడారం మహాజాతరకు దాదాపుగా రూ. 2 కోట్ల 50 లక్షలపైగా ప్రజలు రానున్న నేపథ్యంలో మేడారం పరిసర ప్రాంతాలు కాలుష్యం బారిన పడుతోందని ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యదర్శి సిహెచ్ సాగర్ అన్నారు. తమ సంస్థ గత 14 ఏళ్లుగా లక్షలాది క్యూట్, క్లాత్ బ్యాగులను భక్తులకు ఉచితంగా అందజేసి ప్లాస్టిక్, కాలుష్య రహిత మేడారంగా తీర్చిదిద్దేందుకు ప్రజలను చైతన్యవంతులను చేస్తుందన్నారు. ఈ ఏడాది కూడాతమ సంస్థ ఆధ్వర్యంలో వేలాది మందితో ప్రదర్శనలు ఏర్పాటు చేయబోతున్నామని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రతినిధి బృందం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి, కోశాధికారి రిజ్వాన్, జాతీయ యువజన కార్యదర్శి సుమీర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల పునర్వ్యవస్థీకరణకు సర్కార్ సిద్ధం

మొదటి పేజీ తరువాయి



అన్నారు. మంగళవారం అసెంబ్లీలో శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు రామ్మోహన్ రెడ్డి, వీరేశం, పాల్వాయి హరీష్ తదితరులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మండలాల ఏర్పాటు మొదలుకొని జిల్లాల పునర్వ్యవస్థీకరణ వరకు ఇష్టానుసారంగా, ఎవరి అభ్యర్థనలను పట్టించుకోకుండా చేశారని విమర్శించారు. దీంతో ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అదే విధంగా తమను పొగిడిన వారి కోసం ఒక విధంగా, పొగడని వారి కోసం మరో విధంగా, తమ అదృష్ట సంఖ్యను ఊహించుకుని అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేశారని తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్ల ఆవశ్యకతను కూడా గుర్తించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కేబినెట్‌లో విస్తృతంగా చర్చించి, రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపడతామని స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారుల నుంచి ప్రత్యేక నివేదిక తెప్పించి, ఇదే శాసనసభలో చర్చ చేపట్టి, అందరి ఆమోదంతో జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# ఫామ్ కోసం కోహ్లీ గట్టిగా పోరాడాల్సింది

## భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలగడంపై భారత మాజీ క్రిటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ నిరాశ, విచారం వ్యక్తం చేశాడు. కింగ్ కోహ్లీ రెడ్ బాల్ ్రీర్?కు ముందుగానే ముగింపు పలకడానికి బదులుగా, తన ఫామ్?ను తిరిగి పొందడానికి మరింత గట్టిగా పోరాడాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఫ్యాబ్ ఫోర్?లోని జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్ వంటి బ్యాటర్లు టెస్టుల్లో రాణిస్తున్న సమయంలో కోహ్లీ ఆ ఫార్మాట్?కు దూరం కావడం బాధగా ఉందన్నాడు. ఈ మేరకు టెస్టు క్రిట్?కు విరాట్ కోహ్లీ గుడ్ బై చెప్పడం గురించి తన అభిప్రాయాలను తెలియజేస్తూ ఇన్?స్టాలో సంజయ్ మంజ్రేకర్ ఓ వీడియోను షేర్ చేశారు. టెస్టు క్రిట్?లో ఇంగ్లాండ్ ప్లేయర్ జో రూట్ రోజురోజుకు సరికొత్త శిఖరాలు అందుకుంటున్నాడని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. ఈ నేపథ్యంలో తన మనసు మాత్రం విరాట్ కోహ్లీ వెంటే పరుగులు తీస్తోందన్నాడు. విరాట్ చాలా ముందుగానే టెస్టులకు గుడ్ బై చెప్పాడని అన్నాడు. రిటైర్ అవ్వడానికి ఐదేళ్ల ముందు నుంచి అతడు సరైన ఫామ్ లేక ఇబ్బంది పడ్డాడని గుర్తు చేసుకున్నాడు. అయినా సరే పట్టువీడకుండా ఆడాడని, గత ఐదేళ్లలో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 31గా ఉందని వెల్లడించాడు. అలాంటపుడు తన లోపాలు సరిచేసుకుని ముందుకు సాగాల్సిందిపోయి టెస్టు క్రిట్ నుంచి రిటైర్ కావడం దురదృష్టకరమన్నాడు. జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్ టెస్టు క్రికెట్‌లో మరింత గొప్పగా పేరు తెచ్చుకుంటూ ఉంటే కోహ్లీ మాత్రం ఇలా చేయడం విచారకరమని పేర్కొన్నాడు. టాప్ ఆర్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డే ఫార్మాట్లో మాత్రం విరాట్ కొనసాగుతున్నాడని, ఆ నిర్ణయం తనను తీవ్రంగా నిరాశపర్చిందని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. cవిరాట్ కోహ్లీ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటిస్తే బాగుండేది. కానీ అతడు టాప్ ఆర్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డేలలో మాత్రం కొనసాగాలనే నిర్ణయించుకున్నాడు. ఈ నిర్ణయం నన్ను నిరాశకు గురిచేసింది. టెస్టు, టీ20 క్రిట్ ఈ రెండు బ్యాటర్‌కు భిన్నమైన సవాళ్లను ఇస్తాయి. టెస్టు క్రిట్ ఓ ఆటగాడిని ఎల్లప్పుడూ పరీక్షిస్తుంటుంది. కానీ కోహ్లీ దానినే వదిలేయడం గమనార్హం. బాగా ఫిట్‌గా ఉండి కూడా ఇంకొన్నాళ్లు పోరాడకుండా కోహ్లీ టెస్టు ఫార్మాట్‌ను వదిలిలేశాడు. ఒకవేళ కోహ్లీని ఒక సిరీస్ నుంచి తప్పిస్తే ఫస్ట్ క్లాస్ క్రిట్ ఆడాల్సింది. ఆ తర్వాత మళ్లీ టెస్టుల్లోకి రీఎంట్రీ ఇవ్వడానికి ప్రయత్నించాల్సింది.c అని సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయపడ్డాడు. ఇటీవలే టీమ్ఇండియా మాజీ ఆటగాడు నవ్‌జ్యోత్ సింగ్ సిద్ధూ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. దేవుడు తనకు వరం ప్రసాదించి ఏదైనా కోరుకోమంటే కోహ్లీ తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకోని టెస్టు క్రిట్ ఆడేలా చేయమని అడుగుతానని చెప్పాడు. 1.5 బిలియన్ల జనాభా ఉన్న దేశానికి ఇంతకంటే ఆనందాన్ని ఏదీ ఇవ్వదన్నాడు. 20 ఏళ్ల యువకుడిలా విరాట్ ఫిట్ నెస్ ఉందని, అతడు 24 క్యారెట్ల గోల్డ్ అని కొనియాడాడు. ఈ మేరకు ఇన్?స్టా పోస్టులో రాసుకొచ్చాడు.ప్రస్తుతం కింగ్ కోహ్లీ వన్డే ఫార్మాట్?లో మాత్రమే కొనసాగుతున్నాడు. టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పేశాడు. కోహ్లీ 123 టెస్టు మ్యాచ్‌లలో (210 ఇన్నింగ్స్ లు) 30 శతకాలు, 31 హాఫ్ సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. 2019 చివరి నాటికి కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 54.97 ఉండగా, రిటైర్మెంట్ అయిననాటికి 46.85కి పడిపోయింది.గత ఐదేళ్లుగా టెస్ట్ క్రిట్‌లో కోహ్లీ పేలవ ఫామ్?తో సతమతమయ్యాడు. 2021 నుంచి విరాట్ తాను ఆడిన 39 టెస్టు మ్యాచ్‌లలో (69 ఇన్నింగ్స్ లు) 30.72 సగటుతో 2028 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, తొమ్మిది అర్ధ సెంచరీలు ఉన్నాయి. బౌలర్లు ఆఫ్ స్టంప్?కు వెలుపల బంతులు వేసి కోహ్లీ బలహీనతను ఉపయోగించుకుని ఎక్కువసార్లు ఔట్ చేశారు. గత ఐదేళ్లలో కోహ్లీని ఎక్కువ సార్లు (5) ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఔట్ చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన తన చివరి సిరీస్‌లో కోహ్లీ తొమ్మిది ఇన్నింగ్స్‌లలో కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు.

# గిల్, సూర్య, యశస్వి జైస్వాల్ అట్టర్ ఫ్లాప్!

ప్రతిష్టాత్మక విజయ్ హాజరే ట్రోఫీ 2025 టోర్నీఅబశ్రీశ్రీలో బరిలోకి దిగిన భారత వన్డే ్టెన్ శుభ్‌మన్ గిల్, టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్, ఓపెనర్ యశస్వి జైస్వాల్ తీవ్రంగా నిరాశపర్చారు. మంగళవారం జరిగిన ఐదో రౌండ్ విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌ల్లో పంజాబ్ తరఫున బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్.. 12 బంతుల్లో 11 పరుగులే చేసి వెనుదిరిగాడు. గోవాతో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ తరఫున బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్.. తీవ్రంగా నిరాశపరిచాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు అతని వైఫల్యం ఆందోళన కలిగిస్తోంది. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ అనంతరం శుభ్‌మన్ గిల్ ఒక్క చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లో మెడనొప్పికి గురైన అతను.., టీ20తో పాటు వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. విజయ్ హజారేతోనే రీఎంట్రీ ఇచ్చిన గిల్ తీవ్రంగా నిరాశపర్చాడు.హిమాచల్ ప్రదేశ్‌తో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబై తరఫున బరిలోకి దిగిన యశస్వి జైస్వాల్(15), సూర్యకుమార్ యాదవ్(24) విఫలమయ్యారు. గాయం తర్వాత బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్(82) మాత్రం టీ20 తరహా బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముంబైకి సారథ్యం వహించిన అయ్యర్.. నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చి టీ20 తరహాలో ఆడాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82 పరుగులతో రాణించాడు. క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. వర్షం అంతరాయ కలిగించిన ఈ మ్యాచ్‌ను అంపైర్లు 33 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 33 ఓవర్లలో 9 వికెట్లకు 299 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. అయ్యర్‌తో పాటు ముషీర్ ఖాన్(51 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీతో రాణించాడు. హైదరాబాద్ తరఫున బరిలోకి దిగిన మహమ్మద్ సిరాజ్(4/58) నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో నిప్పులు చెరిగాడు. ఈ మ్యాచ్‌లోనే మహమ్మద్ షమీ(3/70) మూడు వికెట్లు పడగొట్టాడు. సిరాజ్, గిల్, శ్రేయస్, జైస్వాల్.. బుధవారం బరోడాకు వెళ్లనున్నారు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ నేపథ్యంలో అక్కడ జట్టుతో చేరనున్నారు. న్యూజిలాండ్‌తో తొలి వన్డే జనవరి 11న వడోదర, రెండో వన్డే జనవరి 14న రాజ్‌కోట్ వేదికగా, మూడో వన్డే జనవరి 18న ఇండోర్‌లో జరగనుంది.

# మెంటార్‌గా మిథలీ రాజ్

ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో, ముఖ్యంగా క్రికెట్‌లో సంచలన మార్పులు దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకునేలా ఆంధ్ర క్రిట్ అసోసియేషన్ అడుగులు వేస్తోంది. విజయవాడ వేదికగా ఏసీఏ నూతన అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ వేడుకే మార్పునకు సంకేతాలు ఇచ్చింది. ఏసీఏ అధ్యక్షుడు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ నేతృత్వంలో ఆంధ్ర క్రిట్‌ను సమూలంగా ప్రక్షళన చేస్తూ అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులను తీస్కుళ్లేలా ప్రణాళికలను సిద్ధం చేశారు. ఆంధ్ర క్రిట్ అసోసియేషన్ గతేడాది కాలంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు చేపట్టిందని కేశినేని చిన్ని తెలియజేశారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా క్షత్రస్థాయిలో మార్పులు కనిపిస్తున్నాయని చెప్పుకొచ్చారు. విశాఖ స్టేడియం పునరుద్ధరణ: ఆంధ్ర గడ్డపై అంతర్జాతీయ క్రికెట్‌కు చిరునామా అయిన విశాఖ స్డేడియాన్ని సరికొత్తగా తీర్చి దిద్దుతున్నారు. స్టేడియంలోని ఛైర్స్‌ను మార్చడంతోపాటు ప్రధాన మైదానం తరహాలోనే బి గ్రౌండ్‌ను కూడా అత్యాధునిక రెస్ట్ రూమ్స్, వసతులు కల్పించబోతున్నారు. మంగళగిరి స్పోర్ట్స్ సెంటర్: మంగళగిరి స్టేడియాన్ని కేవలం క్రిట్ మైదానంగానే కాకుండా ఒక పూర్తి స్థాయి స్పోర్ట్స్ సెంటర్‌గా మార్చాలని ఏసీఏ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఇది భవిష్యత్‌లో రాష్ట్ర క్రీడాకారులకు కేంద్ర బిందువుగా మారనుంది. బెంగళూరులోని నేషనల్ క్రిట్ అకాడమీ ఏ స్థాయిలో శిక్షణ అందిస్తోందో, అదే తరహాలో మూలాడును అభివృద్ధి చేయబోతున్నట్టు చిన్ని వెల్లడించారు.




రాయలసీమ అభివృద్ధి: కడప స్టేడియంలో గతంలో మౌలిక వసతుల కొరత ఉండేదని గుర్తించిన ఏసీఏ అక్కడ క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా గదులు నిర్మాణం చేపడుతోంది. ఆంధ్ర క్రిట్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచే నిర్ణయం తీసుకుంది ఏసీఏ, మహిళా క్రిట్ దిగ్గజం మిథలీరాజ్‌ను ఆంధ్ర మహిళా క్రిట్ జట్టుకు మెంటార్‌గా నియమించబోతున్నట్టు ఏసీఏ ప్రకటించింది. ఇది రాష్ట్రంలోని మహిళా క్రీడాకారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందనడంలో సందేహం లేదని అంటున్నారు. అంతే కాకుండా ఆంధ్ర రంజీ, సీనియర్ జట్లకు అంతర్జాతీయ కోచింగ్ అనుభవాన్ని అందించేందుకు న్యూజిలాండ్ మాజీ ఆటగాడు ప్రముఖ కోచ్ గ్యారీ స్టీడ్‌ను రంగంలోకి దించుతున్నారు. ఒక విదేశీ కోచ్ నేతృత్వంలో ఆంధ్ర క్రీడాకారులు శిక్షణ పొందడం వల్ల వారి టెక్నిక్ అంతర్జాతీయ స్థాయికి చేరుతుందని భావిస్తున్నారు. ఏసీఏ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గడిచిన ఏడాది కాలంలో అత్యధిక సంఖ్యలో అంతర్జాతీయ మ్యాల్‌లు నిర్వహించామన్నారు. ఉమెన్ వరల్డ్ కప్ మ్యాచ్‌ల నిర్వహణ ఏసీఏ సమర్థతకు నిదర్శనంగా చెప్పుకొచ్చారు. మహిళా క్రీడాకారులను గౌరవించే క్రమంలో స్టేడియం రెండు ప్రధాన ద్వారాలకు మహిళా క్రిటర్ల పేర్లు పెట్టినట్టు గుర్తు చేశారు. త్వరలోనే రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన మహిళా క్రిట్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. క్రిట్ కేవలం నగరాలకే పరిమితం కాకుండా పల్లెటూళ్లకు కూడా విస్తరించాలని ఏసీఏ మరో ప్రోగ్రామ్ చేపట్టనుంది. రూరల్ టాలెంట్ సెర్చ్ పేరుతో కార్యక్రమం చేపట్టనుంది. వారికి ప్రత్యేక కోచింగ్ క్యాంపులు నిర్వహించనున్నారు. అదనంగా అండర్ -14 విభాగంలో కూడా టాలెంట్ హంట్ నిర్వహించి చిన్న వయసులోనే క్రీడాకారులను గుర్తించనున్నారు.

# భారీ ఆధిక్యం దిశగా ఆస్ట్రేలియా!

## సిడ్నీ వేదికగా ఇంగ్లండ్ తో ఆఖరి టెస్ట్

## 105 బంతుల్లో ట్రావిస్ హెడ్ సెంచరీ




యాషెస్ సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్(166 బంతుల్లో 24 ఫోర్లు, సిక్స్‌తో 163),్టెన్ స్టీవ్ స్మిత్(205 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 129 నాటౌట్) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 124 ఓవర్లలో 7 వికెట్లకు 518 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/108) మూడు వికెట్లు తీయగా.. బెన్ స్టోక్స్(2/87) రెండు వికెట్లు పడగొట్టాడు. జోష్ టంగ్, జాకోబ్ బెథెల్ తలో వికెట్ తీసారు. 166/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఓవర్‌నైట్ బ్యాటర్ ట్రావిస్ హెడ్, నైట్ వాచ్‌మన్ మైకెల్ నేసర్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న ట్రావిస్ హెడ్.. నేసర్‌తో కలిసి మూడో వికెట్‌కు 72 పరుగులు జోడించాడు.నేసర్‌ను కార్స్ ఔట్ చేయగా.. ్రీర్‌లో లాస్ట్ టెస్ట్ ఆడుతున్న ఉస్మాన్ ఖవాజా(17) ఫుల్‌టాస్ బాల్‌కు వెనుదిరిగాడు. డబుల్ సెంచరీ దిశగా సాగిన ట్రావిస్ హెడ్‌ను బెథెల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. స్టీవ్ స్మిత్ 166 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఉస్మాన్ ఖవాజా(17), అలెక్స్ క్యారీ(16), కామెరూన్ గ్రీన్(37) విఫలమవ్వగా.. బ్యూ వెబ్‌స్టర్(58 బంతుల్లో 4 ఫోర్లతో 42)తో కలిసి మరో వికెట్ పడకుండా స్మిత్ మూడో రోజు ఆటను ముగించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 384 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(242 బంతుల్లో 15 ఫోర్లతో 160) భారీ శతకంతో చెలరేగగా.. హ్యారీ బ్రూక్(97 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 84) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైకెల్ నేజర్(4/60) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. కామెరూన్ గ్రీన్, మార్నస్ లబుషేన్ చెరో వికెట్ తీసారు. నాలుగో రోజు ఆట మ్యాచ్ గమనాన్ని నిర్దేశించనుంది. ఇంగ్లండ్ కూడా ధీటుగా బదులిస్తే ఈ మ్యాచ్ డ్రా అవుతుంది. లేదంటే ఆసీస్‌కు విజయవకాశాలు మెరుగవుతాయి.

# దుమ్మురేపిన శ్రేయస్ అయ్యర్..

టీమిండియా వన్డే వైస్ ్టెన్ శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపాడు. ప్రాణాంతక గాయం తర్వాత బరిలోకి దిగిన తొలి మ్యాచ్‌లోనే విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ , ఎలైట్ గ్రూప్-సీలో భాగంగా జైపూర్ వేదికగా హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ ముంబై తరఫున బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో ముంబైకి సారథ్యం వహిస్తున్న అయ్యర్.. నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చి టీ20 తరహాలో ఆడాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82 పరుగులతో రాణించాడు. క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. వర్షం అంతరాయ కలిగించిన ఈ మ్యాచ్‌ను అంపైర్లు 33 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 33 ఓవర్లలో 9 వికెట్లకు 299 పరుగుల భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. అయ్యర్‌తో పాటు ముషీర్ ఖాన్(51 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ ప్రదర్శనతో శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్‌కు క్లియరెన్స్ లభించనుంది. ఆస్ట్రేలియా పర్యటనలో క్యాచ్ అందుకునే క్రమంలో శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అతని పక్కటెముకల కింద ఉన్న ప్లీహానికి తీవ్ర గాయం కావడం, అంతర్గత రక్త స్రావం కావడంతో అయ్యర్‌ను ఐసీయూకి తరలించి చికిత్స అందించిన సంగతి తెలిసిందే. భారత ఫిజియోల అప్రమత్తతతో ప్రాణాంతక గాయం నుంచి అయ్యర్ బయటపడ్డాడు. గత మూడు నెలలుగా ఇంటికే పరిమితమైన అయ్యర్.. ఇటీవలే బెంగళూరులోని సెంట్రల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఓఈ)లో చేరి రిహాబిలిటేషన్ తీసుకున్నాడు. సీఓఈలో ఇప్పటికే తన తొలి 50 ఓవర్ల రిటర్న్ టు ప్లే మ్యాచ్ ఆడిన అయ్యర్.. రెండో రిటర్న్ టు ప్లే మ్యాచ్‌గా విజయ్ హజారే ట్రోఫీ బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో రాణించడంతో అతని ఫిట్‌నెస్‌కు క్లియరెన్స్ లభించనుంది. ఇప్పటికే న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌అబశ్రీశ్రీకు శ్రేయస్ అయ్యర్‌అబశ్రీశ్రీను ఎంపిక చేసిన సెలెక్టర్లు ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని పేర్కొన్నారు. తాజా ప్రదర్శనతో అయ్యర్ అంతర్జాతీయ రీఎంట్రీకి మార్గం సుగుమమైంది. తొలి వన్డే జనవరి 11న వడోదర, రెండో వన్డే జనవరి 14న రాజ్‌కోట్ వేదికగా, మూడో వన్డే జనవరి 18న ఇండోర్‌లో జరగనుంది.

# బీసీసీఐకి నష్టమా లేక ఐసీసీకి నష్టమా?

టీ20 వరల్డ్ కప్ 2026లో తమ మ్యాచ్‌లను భారత్‌కు వెలుపల నిర్వహించాలని బంగ్లాదేశ్ కోరుకుంటోంది. భద్రతా కారణాలను చూపుతూ బంగ్లాదేశ్ క్రిట్ బోర్డు తమ జట్టును భారత్‌కు పంపడానికి నిరాకరించింది. పాకిస్థాన్ మ్యాచ్‌లు ఇప్పటికే శ్రీలంకలో జరగనున్నాయి. ఇప్పుడు బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కూడా ఆతిథ్య దేశమైన భారత్‌లో జరగకపోతే, బీసీసీఐకి ఏదైనా నష్టం జరుగుతుందా? ముందుగా, టీ20 వరల్డ్ కప్ 2026 అనేది ఒక ఐసీసీ ఈవెంట్ అని అర్థం చేసుకోవడం ముఖ్యం. అంతర్జాతీయ క్రిట్ కౌన్సిల్ నిర్వహించే ఈవెంట్‌లో టిక్కెట్లు, స్పాన్సర్‌షిప్, బ్రాడ్‌కాస్ట్ నుంచి వచ్చే ఆదాయం నేరుగా బీసీసీఐకి వెళ్లదు, అది వరల్డ్ కప్ ఆతిథ్య దేశమైనప్పటికీ. ఈవెంట్ నుంచి వచ్చే ఆదాయాన్ని ఐసీసీ బిజినెస్ కార్పొరేషన్ చూసుకుంటుంది. ఆతిథ్య బోర్డు, అంటే బీసీసీఐ పాత్ర టీ20 వరల్డ్ కప్ నిర్వహణ, కార్యకలాపాల వరకు మాత్రమే పరిమితం అవుతుంది. టీ20 వరల్డ్ కప్ 2026 ద్వారా బీసీసీఐ ఆదాయం మ్యాచ్ డే సర్ప్లస్, స్పాన్సర్‌షిప్ నుంచి వస్తుంది. అందువల్ల, బంగ్లాదేశ్ మ్యాచ్‌లను భారత్‌కు వెలుపల షిఫ్ట్ చేస్తే, బీసీసీఐ ఆదాయంపై పెద్దగా ప్రభావం ఉండదు. బీసీసీఐకి నష్టం జరిగినా, అది మ్యాచ్ డే-ఎకనామిక్స్‌కు మాత్రమే పరిమితం అవుతుంది. టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ ఇప్పటికే విడుదలైనందున, ఆటగాళ్లు, కోచింగ్, ఇతర సహాయక సిబ్బందితో సహా ఇతర అధికారుల బస, విమాన బుకింగ్‌లు ముందే జరుగుతాయి. ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కోల్‌కతా, ముంబైలో జరగాల్సి ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ మ్యాచ్‌లు షిఫ్ట్ అయితే, అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఆటగాళ్లు, ఇతర సిబ్బందికి హోటల్ బుకింగ్, విమాన ప్రయాణం వంటి ఖర్చులను ఐసీసీ భరిస్తుంది. అందువల్ల, బంగ్లాదేశ్ మ్యాచ్‌లు భారత్‌కు వెలుపల షిఫ్ట్ అయితే, వారితో ఆడే జట్ల ఆటగాళ్లు కూడా వేరే వేదికలకు ప్రయాణించాల్సి ఉంటుంది. దీనివల్ల కొంతవరకు ఐసీసీ ఖర్చు పెరగవచ్చు, కానీ బీసీసీఐ లేదా ఆ దేశ క్రిట్ బోర్డుకు కాదు. టీ20 వరల్డ్ కప్ 2026 ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం, బంగ్లాదేశ్ గ్రూప్ జలో ఇంగ్లాండ్, ఇటలీ, నేపాల్, వెస్టిండీస్‌తో ఉంది. బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో ఆడనుంది.





# ప్యారిస్ లే గ్రాండ్ థియేటర్‌లో వారణాసి టీజర్ ప్రదర్శన



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి' కోసం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం తాజాగా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జనవరి 5న ఈ సినిమా టైటిల్ టీజర్‌ను పారిస్‌లోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్‌లో ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయం తెలుపుతూ లే గ్రాండ్ రెక్స్ తన అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. దీంతో అక్కడ ప్రదర్శించిన తొలి భారతీయ సినిమా గ్లింప్స్‌గా 'వారణాసి' రికార్డు నెలకొల్పింది. ఇది ఇండియన్ సినిమాకు గొప్ప గుర్తింపు అని అభిమానులు భావిస్తున్నారు. గతంలో రజనీకాంత్ 'కబాలి', ప్రభాస్ 'బాహుబలి 2', 'సాహో' చిత్రాలను ఈ థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే విడుదలకు ముందే భారీ స్థాయి-ంలో గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' సిద్ధమవుతోంది. ఇందులో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందులో కొన్ని సన్నివేశాల్లో ఆయన రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం 2027 ఏప్రిల్ 9న విడుదల కానున్నట్లు రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# రొమాంటిక్ కామెడీ జానర్‌లో నటించాలని ఉంది

## నటి దీపికా పడుకొనె వెల్లడి

తనకు రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలనుందని నటి దీపికా పదుకొణె చెప్పారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా కొంతమంది అభిమానులతో ముచ్చటించారు. రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలని ఉందని, కచ్చితంగా చేస్తాను. నాకు చాలా ఇష్టమైన జానర్‌లలో అదీ ఒకటి. ప్రేక్షకులు కూడా అలాంటి సినిమాలను ఇష్టపడతారు. నేను, నా టీమ్ కొన్నిరోజులుగా ఇలాంటి కథల కోసం వెతుకుతున్నాం. కానీ, ప్రస్తుతం ఈ రకమైన చిత్రాలకు మద్దతు ఇచ్చే నిర్మాతలు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇవి రాసే రైటర్స్ కూడా తగ్గిపోయారని దీపిక అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేస్తే.. అందులో హీరోగా ధురంధర్ (రణ్‌వీర్‌సింగ్) అయితే ఓకే అని సరదాగా బదులిచ్చారు.'ఓటీటీ వేదికగా అలాంటి చిత్రాల్లో నేను నటిస్తే మీరు బాధపడరు కదా?' అని దీపికా అభిమానులను అడిగారు. దీంతో త్వరలోనే ఈ స్టార్ హీరోయిన్ ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నారా..? అంటూ వార్తలు మొదలయ్యాయి. చివరిగా దీపిక 'కల్కి 2898ఏడీ'లో సుమతిగా కనిపించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం షారుక్ సరసన 'కింగ్'లో నటిస్తున్నారు. అలాగే అల్లు అర్జున్ హీరోగా అట్లీ తెరకెక్కిస్తున్న ప్రాజెక్ట్‌లోనూ లీడ్ రోల్‌లో సందడి చేయనున్నారు.



## నేనిప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు

### రూమర్స్‌కు చెక్ పెట్టిన మీనాక్షి చౌదరి


'అనగనగా ఒక రాజు'తో ఈ సంక్రాంతికి అలరించడానికి సిద్ధమయ్యారు నటి మీనాక్షి చౌదరి . నవీన్ పొలిశెట్టితో కలిసి ఆమె నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి తన పెళ్లంటూ వస్తోన్న రూమర్స్‌పై స్పందించారు. 'లక్కీ భాస్కర్' తర్వాత తల్లి పాత్రలు చేయడానికి మీకు ఆసక్తి లేదని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.. నిజమేనా?' అనే ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. అసలు రూమర్స్ ఎలా సృష్టిస్తారో నాకు అర్థం కావట్లేదు. నేను అలాంటి కామెంట్స్ ఎక్కడా చేయలేదు. కథ, పాత్రకు ప్రాధాన్యమిస్తాను. కథ బాగుంటే ఎలాంటి పాత్రలోనైనా చేస్తాను. నేను పెళ్లి చేసుకోనున్నట్లు కూడా ఇటీవల ఎన్నో వార్తలు వచ్చాయి. అలాంటి రూమర్స్ విని నేను అలసిపోయాను. వాటిలో నిజం లేదు. నేను ఇప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు' అని మీనాక్షి స్పష్టతనిచ్చారు. టాలీవుడ్ యంగ్ హీరోతో మీనాక్షి ప్రేమలో ఉన్నట్లు ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల ఆమె టీమ్ ఈ రూమ-ర్స్‌ను ఖండించినప్పటికీ ఇవి ఆగలేదు. ఇప్పుడు ఏకంగా మీనాక్షినే దీనిపై స్పష్టతనిచ్చి చెక్ పెట్టారు.

# ఉర్రూతలూగించేలా ప్రభాస్ నాచే.నాచే సాంగ్




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ది రాజా సాబ్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దర్శకుడు మారుతి హారర్ ఫాంటసీ జానర్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండటంతో ప్రచార కార్యక్రమాలు వేగం పెంచాయి. ఇప్పటికే విడుదలైన 'రెబల్ సాబ్', 'సహనా సహనా' పాటలు, 'రాజే యువరాజే' మ్యూజిక్ బిట్ సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా విడుదలైన మరో స్పెషల్ సాంగ్ చర్చనీయాంశంగా మారింది.సోమవారం ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో 'నాచే నాచే' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాట 1982లో మిథున్ చక్రవర్తి నటించిన డిస్కో డ్యాన్సర్ సినిమాలోని సూపర్ హిట్ నంబర్ కోయి యహాన్ నాచే'కు ఆధునిక రీమిక్స్‌గా రూపొందింది. అప్పట్లో బప్పీ లహరి అందించిన ఒరిజినల్ ట్యూన్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత అదే పాటను నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా కొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. తమన్ ఈ పాటకు ఎనర్జిటిక్ బీట్ ఇచ్చారు. నకాష్ అజీజ్, బృందా కలిసి ఈ పాటను ఆలపించారు. 'నాచే నాచే' పాటలో ప్రభాస్ తన స్టైలిష్ స్వాగ్‌తో పాటు డ్యాన్స్‌లోనూ కొత్త కోణాన్ని చూపించారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురూ గ్లామర్‌తో పాటు స్టెప్పుల విషయంలోనూ పోటీపడుతూ కనిపించారు. ప్రభాస్‌కు జోడీగా ముగ్గురు హీరోయిన్లు కనిపించడం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గ్రీస్‌లోని అందమైన లొకేషన్లలో భారీ స్థాయిలో షూట్ చేయడంతో పాట విజువల్స్ గ్రాండ్‌గా కనిపిస్తున్నాయి. కొత్త తరహా కాస్ట్యూమ్స్, స్టైలింగ్ కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటను హిందీ, తమిళ్ భాషల్లో విడుదల చేయగా, తెలుగు వెర్షన్‌ను ప్రత్యేకంగా రిలీజ్ చేయడం లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు ప్రేక్షకులు కూడా థియేటర్లలో హిందీ వెర్షన్‌లోనే ఈ పాటను చూడనున్నారు. ఈ నిర్ణయం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. సంక్రాంతి రేసులో ప్రభాస్ ఈసారి ఎలాంటి మ్యాజిక్ చూపిస్తాడో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# టాక్సిస్‌లో రుక్మిణీ వసంత్



యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్‌దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో రుక్మిణి వసంత్ ఉన్నట్లు టీమ్ ప్రకటించింది. ఇందులో ఆమె మెలిసా అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మోడ్రన్ డ్రెస్‌లో పబ్‌లో నడుస్తూ రుక్మిణి కనిపిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్‌ల లుక్‌ను విడుదల చేశారు. ఇప్పుడు రుక్మిణి కూడా అందులో ఉన్నట్లు అధికారికమైంది. దీంతో ఇందులో నలుగురు హీరోయిన్స్ అయ్యారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్‌గా, నయనతార గంగ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463